# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 337 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.06.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్థప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఈనెల 15 నుంచి సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటన



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

8 రోజుల పాటు జపాన్‌లో పర్యటించనున్న రేవంత్ తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా సీఎం పర్యటన జపాన్‌లో కొత్త సాంకేతిక పరిజ్ఞానం.. ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం చేయనున్న రేవంత్ స్కిల్ వర్సిటీ కోసం సాంకేతిక అభివృద్ధిపై అధ్యయనం అభివద్ధిలో భాగస్వామ్యంకావాలని జపాన్‌ను కోరే అవకాశం.

## కుటుంబ సమేతంగా భద్రాద్రి రామయ్య పెళ్లికి సీఎం రేవంత్ రెడ్డి!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 05**



పవిత్ర గోదావరి నది ఒడ్డున కొలువైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించు కొని ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. గత నెల 30 వ తేదీన ప్రారంభమైన శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 12వ తేదీ వరకు కొనసాగునున్నాయి. ఈ నేపథ్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భద్రాచలం పర్యటన ఖరారు అయింది. రేపు ఉదయం భద్రాచలా నికి తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,పయనం కానున్నారు. కుటుంబ సమేతంగా... భద్రాద్రి రామయ్యను దర్శించుకోబోతున్నారు ఇక ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా భద్రాద్రి రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించబోతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇక సీఎం రేవంత్ రెడ్డి వెంట తెలంగాణ పలువురు మంత్రులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు అలాగే అధికారులు కూడా రానున్నారని తెలుస్తోంది. ఈ మేరకు.అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో పోలీసులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా. చూస్తున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ సీఎం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలో నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో సీఎం ప్రసంగించారు.

## తెలంగాణ కొత్త సి ఎస్ గా కె,రామకృష్ణారావు?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 05**



రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె రామకృష్ణారావు,ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది, 1989 బ్యాచ్ కు చెందిన ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి, 2021 జనవరి నుంచి సి ఎస్ గా వ్యవహరిస్తున్నారు. ఆమె పదవి కాలం వచ్చే నెలతో ముగియనుంది ఈ నేపథ్యంలోనే తదుపరి సి ఎస్ గా కె, రామకృష్ణారావు, పేరును ఖరారు చేసినట్లు సమాచారం. 1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన రామకృష్ణారావు తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తు న్నారు. రామకృష్ణారావు వచ్చే ఆగస్టులో రిటైర్?కానున్నారు. ప్రస్తుతమున్న ఐఏఎస్‌ల్లో శశాంక్?గోయల్?తరువాత సీనియర్‌గా రామకృష్ణారావు ఉన్నారు. ఆర్థిక శాఖలో ఆయన చేసిన సేవలు, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో ఆయన కున్న అనుభవం తొడ్పడు తుందని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆయనను సీఎస్‌గా నియమించాలనే ఆలోచన చేసినట్లుగా సమాచారం. రామకృష్ణారావు గతంలో నల్గొండ జాయింట్?కలెక్టర్‌గా, గుంటూరు కలెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుత సీఎస్?శాంతి కుమారి, తన సర్వీసుకు వీఆర్ఎస్ తీసుకోవాలనే యోచనలో ఉన్నట్లుగా తెలిసింది. ఆమె వీఆర్ఎస్?నిర్ణయాన్ని వచ్చేవారం ప్రకటించనున్నట్లుగా సమాచారం. దీంతో కొత్త సీఎస్‌గా కె,రామకృష్ణారావును నియమించేందుకు ప్రభు త్వం నిర్ణయించినట్లుగా సమాచారం. వాస్తవంగా శాంతి కుమారి ఈనెలఖరున పదవీ విరమణ చేయనున్నారు. అంత కంటే ముందుగానే ఆమె వీఆర్ఎస్?తీసుకో వాలని ఆలోచన చేస్తున్న ట్లుగా తెలిసింది. వీఆర్ఎస్? తరువాత శాంతి కుమారి ని చీఫ్?ఇన్ఫర్మేషన్?కమిషనర్‌గా నియమించ నున్నట్లుగా సమాచారం. ఆమె నియామకం ఇప్పటికే ఖరారు అయిందని, కేవలం అధికారిక ప్రక్రియ మాత్రమే జరగాల్సి ఉందని తెలిసింది. వచ్చే వారం సమాచార కమిషనర్‌లకు సంబంధించిన నియామక సమావేశం జరగనున్నట్లు గా తెలిసింది. సీఎం రేవంత్?రెడ్డి అధ్యక్ష తన జరిగే సమావేశంలో ఆమెతో పాటు మరికొందరు సమాచార కమిషనర్‌లుగా నియమించనున్నట్లుగా తెలిసింది.


## రామానాయుడు స్టూడియోస్కు నోటీసులు?




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

విశాఖలో వివాదాస్పదంగా మారిన రామానాయుడు స్టూడియో భూముల జప్తునకు ప్రభుత్వం సిద్ధమైంది. సురేష్ ప్రొడక్షన్స్కు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామని వైజాగ్ కలెక్టర్ హరేందిర ప్రసాద్ తెలిపారు. మధురవాడ సర్వే నెంబర్ 336/పి తో పాటు మరి కొన్ని నంబర్లలో 34.44 ఎకరాలను స్టూడియో, చిత్ర నిర్మాణ అవసరాల కోసం ప్రభుత్వం భూమిని కేటాయించగా... అయితే, అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిగినట్టు ప్రభుత్వం గుర్తించింది.

## రేపు పాంబన్ వంతెనను ప్రారంభించనున్న ప్రధాని



**టి ఎన్/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి ప్రారంభానికి ముస్తాబైంది. తమిళనాడు లోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో నూతనంగా నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధాని మోదీ ఆదివారం జాతికి అంకితం చేయనున్నట్లు దక్షిణ రైల్వే తెలిపింది. ఈ కార్యక్రమాన్ని శ్రీరామనవమి రోజున మధ్యాహ్నం 12.45 గంటల సమయంలో ప్రధాని పాంబన్ నుంచి రిమోట్ పద్ధతిలో వంతెన వర్టికల్ లిఫ్ట్ మెకానిజాన్ని ప్రారంభిస్తారు.

## రేపు మధ్యాహ్నం 12 గంటలకు అయోధ్యలో అద్భుత ఆవిష్కృతం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**



రేపు మధ్యాహ్నం 12 గంటలకు అయోధ్యలోని బాలరాముడి ఆలయంలో అద్భుతం ఆవిష్కృతం కానుంది. చైత్రశుద్ధ నవమి రోజున శ్రీరాముడు జన్మించాడు. అందుకే శ్రీరామనవమిని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు పెద్ద పండుగలా జరుపుకుంటారు. అదే రోజున సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తారు. ఇప్పటికే శ్రీరామనవమి ముందస్తు వేడుకలు దేశవ్యాప్తంగా ప్రారంభం అయినట్లు తెలుస్తోంది. రేపు బాలరాముడికి సూర్యభగవానుడు సూర్య తిలకం దిద్దే దృశ్యాలు భక్తులు వీక్షించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటలకు ఈ అద్భుత దృశ్యం కనువిందు చేయనుంది. గతేడాది శ్రీరామనవమికి తొలిసారి ఆదిత్య భగవానుడు బాలరాముడిని తాకిన విషయం తెలిసిందే.ప్రతి ఏడాది శ్రీరామనవమికి బాలరాముడి నుదిటి పైకి భానుడి కిరణాలు ప్రసరించేలా ఆలయాన్ని నిర్మించారు. కాంతి గుడి శిఖరాన్ని తాకే మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని విగ్రహాన్ని చేరేలా కుంభాకార, పుటాకార కటకాలను నిర్మాణ సమయంలో అమర్చిన విషయం తెలిసిందే.

## రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు భారీ శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ఈ –కె వై సి ప్రక్రియ గడువును ఈ ఏడాది ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ప్రకటించింది. అయితే ఇటీవల గత నెల 31 వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహారభద్రతా చట్టం (ఎన్ ఎఫ్ ఎస్ ఏ) కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం.. అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో కోతలు

హైదరాబాద్, ఏప్రిల్ 5 **నివాస్ న్యూస్ ప్రతినిధి** కొత్త నియామకాల్లేవు.. జాబ్ క్యాలెండర్ అటకెక్కింది.. ఒక్క నోటిఫికేషన్ ఇచ్చింది లేదు.. కానీ ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్రలకు పాల్పడుతున్నది. అరకొర వేతనంతో కాలం వెళ్లదీసే ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించేందుకు పావులు కదుపుతున్నది. 25–30 వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్టు సమాచారం. ఇందుకు పీఆర్సీ చైర్మన్ శివశంకర్, జీఏడీ కార్యదర్శి రఘునందన్‌రావు, ఆర్థికశాఖ డిప్యూటీ సెక్రటరీ నాగేశ్వర్‌రావుతో కమిటీ వేసినట్టు తెలిసింది. ఈ కమిటీ రాష్ట్రంలో 4.94 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పనితీరు, ఏజెన్సీలపై అధ్యయనం చేసి, 30 రోజుల్లో నివేదిక అందించనున్నది. ఇటీవల 54 వేల పైచిలుకు ఉద్యోగాలను కొత్తగా భర్తీచేయగా, వీరికి పలు శాఖల్లో పోస్టింగ్స్ ఇచ్చారు. జేఎల్స్‌కు పోస్టింగ్ ఇచ్చారు. ఆయా స్థానాల్లో పనిచేస్తున్న 25–30వేల మందిపై సర్కారు వేటు వేయబోతున్నది. దీంతో వారు దిన దిన గండంగా గడుపుతున్నారు. కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటుతోపాటు ఇటీవల కొత్తగా కాలేజీలు మంజూరుచేశారు. వీటికి ఎలాగు కొత్తపోస్టులు మంజూరుచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉన్నవారిని తొలగించడానికి బదులు, వారిని ఆయా స్థానాల్లో నియమించాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.




# మక్తల్ లో డా బాబా జగ్జీవన్ రామ్ 117 వ జయంతి ఘనంగా నిర్వహించారు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరియు జగ్జీవన్ రామ్ కాలనీలో జరిగిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకల్లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమసమాజ స్థాపన కోసం వారు చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మరియు అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కుషాయిగూడ లో బాబు జాగ్జీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించారు





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ**

మేడ్చల్ జిల్లా : నేడు బాబు జాగ్జీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకొని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అంబేద్కర్ యూత్ కుషాయిగూడ ఆధ్వర్యంలో కుషాయిగూడ కూరగాయల మార్కెట్ యార్డ్ పక్క వీధిలోని బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి , పండాల శివకుమార్ గౌడ్ , పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, యాదగిరి, అనిల్ బాబు, యావపురం రవి, చల్లా వెంకటేష్, పండాల గణేష్ గౌడ్, చిదం బాల్నర్సింహా వంశరాజ్, హనుమంతు, దయానంద్, క్రాంతి, సాకేత్, బుడంపల్లి వెంకటేష్, ఉల్లిగడ్డ వెంకటేష్, దుసరి శంకర్, బాలరాజు, నీరుడు బాబు, మల్లేష్, శ్రవణ్, లక్ష్మణ్, కృష్ణ రావు, స్వామి, శ్రీ రాములు, నాని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచ లో వైభవంగా జరిగిన ఎదుర్కోళ్ళ కార్యక్రమం




**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ**

ఆదివారం నాడు వైభవంగా జరిగే శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణంలో భాగంగా శనివారం రాత్రి వర్తక సంఘం,భజన మందిరం ఆధ్వర్యంలో ఎదుర్కోళ్ల కార్యక్రమం అతి వైభవముగా జరిగింది.ఈ కార్యక్రమంలో సీతమ్మ వారి తరఫున కొంతమంది వేద పండితులు రాములు వారి తరఫున కొంతమంది వేద పండితులు సీతమ్మ వారి,రాములవారి గుణగణాలు వర్ణించారు.ఈ వాదోపవాదాలు చాలా చక్కగా కార్యక్రమానికి వచ్చిన అందర్నీ మంత్రముగ్ధుల్ని చేశారు.తరువాత భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ జరిగింది.

# నల్లబ్యాడ్జీలతో రంజాన్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుడ్లవల్లేరు (కృష్ణా) : రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో మసీదుల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు సోమవారం నిర్వహించారు. కవుతరం, వేమవరం, అంగలూరు, సుబ్బి చెరువు, ఉలవలపూడి, పెంజెంద్ర, డోకిపర్రు, నాగవరం గ్రామాల్లోని మసీదుల వద్ద మత గురువులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లింల ఆస్తులకు భంగం కలిగే విధంగా పార్లమెంట్లో చేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మేడ్చల్ జిల్లా : దళితుల అభ్యుదయానికి నిరంతరం కృషి చేసిన సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ క్రాస్ రోడ్ బాలానగర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి సమ సమాజ స్థాపనకు జీవితకాలం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు 40 సంవత్సరా లు సుదీర్ఘంగా పార్లమెంటులో శాసనసభలో వివిధ హోదాలలో పని చేసి బడుగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు తన సేవలను అందించారు అని అన్నారు రాజ్యాంగం లోని చట్టాలను సవరణలను హక్కులను బడుగు బలహీన వర్గ ప్రజల అభివృద్ధికి ఉపయోగించిన మహనీయుడని అన్నారు ఈ కార్యక్రమంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందజేశారు దళితుల అభ్యున్నతికి కృషిచేసిన దళిత రత్న అవార్డులు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన పాటలు అందరినీ ఎంతగానో ఆహ్లాద పరిచాయి శ్రీ వెంకటేశ్వర నృత్య నికేతన్ ఆధ్వర్యంలో ప్రతిభా రాజ్ గౌడ్ అధ్యక్షతన చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యాంప్రకాష్ బాలానగర్ ఏసిపి షెడ్యూల్ కులాల వివిధ సంఘాల అధ్యక్షులు సభ్యులు సంబంధిత అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసిన పసుపులేటి డెంటల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి శిరీష



**తిరుపతి నివాస్ న్యూస్ ప్రతినిధి**

:- శ్రీరామచంద్రుడు అనగానే మంచి కొడుకు మంచి సోదరుడు, మంచి భర్త, ఆదర్శ పాలకుడు ఒక్కమాటలో చెప్పాలంటే సకల గుణాభిరాముడు అని అంటారు శ్రీ మహావిష్ణువు అవతారాలు అన్నీ భగవంతుడిగానే ఉంటే రామచంద్రుడు మాత్రం మనిషిగా జన్మించాడు ఈ జన్మెత్తినందుకు మనిషిగా ఎలా బతకాలి ఎలాంటి జీవితాన్ని సాగించాలి అసలు వ్యక్తిత్వం ఎలా ఉండాలి కుటుంబంపై ప్రేమను ఎలా వ్యక్తం చేయాలి ఎవరితో స్నేహం చేయాలి ఎవరికి సహాయం చేయాలి జీవితంలో కష్టసుఖాలను స్వీకరిస్తూ ఎలా అడుగు వేయాలి పరిపూర్ణమైన వ్యక్తి ఎలా జీవించాలి ఇలా ఎన్నో ప్రశ్నలకు ఒకే ఒక సమాధానం శ్రీరామచంద్రుడు మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేదసే రఘునాథాయ నాథాయ సీతాయాఃపతయేన్నమః మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు శ్రీ రాఘవం దశరథాత్మజ మప్రమేయం సీతాపతిం రఘుకులాన్వయ రత్న దీపం ఆజానుబాహుం అరవిందదళాయతాక్షం రామం నిశాచర వినాశకరం నమామి శ్రీరామనవమి శుభాకాంక్షలు శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామ నామ వరాననే మీ అందరకీ శ్రీరామనవమి శుభాకాంక్షలు అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు శుద్ధ బ్రహ్మ పరాత్పర రామ కాళాత్మక పరమేశ్వర రామ శ్రీరామ నవమి శుభాకాంక్షలు శ్రీ రామ జయరామ జయ జయ రామ మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు దక్షిణే లక్ష్మణోయస్య వామేచ జనకాత్మజా పురతో మారుతిర్యస్య తం వందే రఘునందనమ్ శ్రీరామనవమి శుభాకాంక్షలుల అంతా రామమయం ఈ జగమంతా రామమయం రామ నామ జపం మీ ఇంట నింపాలి అని పసుపులేటి డెంటల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి శిరీష అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు

# శ్రీరామనవమి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: భద్రాచలం తర్వాత భద్రాచలాన్ని మరిపించే విధముగా కన్నుల పండుగగా జరిగే శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవమునకు పాల్వంచలోని శ్రీ రామాలయ భజన మందిరంలో సీతారామ సేవాదళ్ మహిళలందరితో శ్రీరామ నామ జపం చేసుకుంటూ కళ్యాణ తలంబ్రాలు కలిపే కార్యక్రమం శనివారం జరిగిందని ఈ సందర్భంగా ఆలయ ఈవో రజనీకుమారి మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఆదివారం నాడు వైభవంగా జరిగే సీతారామ స్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని దేవాలయం మొత్తం కూడా రంగురంగుల దీపాలంకరణ చేయడం జరిగిందని ఆదివారం ఉదయం ఏడు గంటలకి మూలవిరాట్లకు సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుంద ని తదుపరి 12 గంటలకు సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం కొరకు వేలాదిగా తరలివచ్చే శ్రీరామ భక్తుల సమక్షమునందు జైశ్రీరామ్ అనే నివాదంతో సీతారామ కళ్యాణం జరుగుతుందని అనంతరం వచ్చిన భక్తులందరికీ కూడా తీర్థప్రసాదాలు,మంచినీరు, అన్న ప్రసాదం ఏ లోటు లేకుండా భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని రకాలుగా ఏర్పాటు చేశాము అని తెలియజేశారు.తలంబ్రాలు కలిపే కార్యక్రమంలో ఆలయ వేద పండితులు వంశీకృష్ణమాచార్యులు మరియు సీతారామ సేవాదళ్ సభ్యులు చలవాది రాజ్యలక్ష్మి, తాటికొండ సరోజ, బచ్చు విజయ, స్వప్న,భారతి, హరీష,నాగ శ్రీలత, దుర్గ,సౌజన్య, మాధవి,అన్నపూర్ణ, హారిక,పద్మ,ఇందిరా మొదలగు వారు పాల్గొన్నారు.

# మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ కు ఘన నివాళులు:డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మధుకర్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

ఉన్నత అధికార ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ పాల్వంచ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ నందు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ మధుకర్ మరియు సహాయం ఇంజనీర్లు సీనియర్ అసిస్టెంట్ పాల్గొని చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మాట్లాడుతూ.. ఆయన మాట్లాడుతూ..30 సంవత్సరాలపాటు ఆయన దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు.గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు.అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని,ఆయన జీవిత పర్యంతం భారతదేశ అభివృద్ధి కోసం అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు.ఆయనను ఆదర్శంగా తీసుకొని గిరిజన ఇంజనీరింగ్ శాఖ బలోపేతం చేయడానికి మరియు అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించి ప్రతి గిరిజన గ్రామానికి ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సహా ఇంజనీర్లు మరియు సిబ్బంది ఉద్దేశించి డిప్యూటీ ఇంజనీర్ టి.మధుకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయక ఇంజనీర్లు శ్రీకాంత్, యస్వంత్ యోగేష్ మరియు సీనియర్ అసిస్టెంట్ సాధు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అన్నమయ్య జిల్లా రాజంపేట శ్రీరామనవమి ఇక్కడశ్రీరామనవమి ఇదే రోజు సీతతో అతని వివాహం కూడా జరిగింది. అందుకే శ్రీరామనవమిని ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి ఆలయంలో సీతారాముల కళ్యాణం జరుగుతుంది. ఆదర్శ దంపతులైన సీతారాములను తలుచుకుంటూ ఈ శ్రీరామనవమికి మీ బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయండి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుగులో ఎప్పటికైనా చెడుపై మంచి విజయం సాధిస్తుంది దానికి ఈ శ్రీరామనవమే సాక్ష్యం మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఆ రాముడు ఆశీస్సులు మీపై సదా ఉండాలని కోరుకుంటున్నాను మీ జీవితం ఆనందం శాంతి శ్రేయస్సుతో నిండి ఉండాలని ప్రార్థిస్తున్నాను శ్రీరామనవమి శుభాకాంక్షలు శ్రీరాముని దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు శ్రీరామనవమి సమానత్వాన్ని సార్వత్రిక, సోదర భావాన్ని ప్రోత్సహిస్తుంది హ్యాపీ శ్రీరామనవమి ఆ శ్రీరాముడు మీపై మీ కుటుంబంపై తన ఆశీస్సులను కురిపించాలని మీ కుటుంబానికి ఆనందాన్ని ఇవ్వాలని కోరుకుంటూ హ్యాపీ శ్రీరామనవమి దీపాల ప్రకాశంతో మంత్రాల జపంతో మీ జీవితం ఆనందం, సంతృప్తితో నిండిపోవాలి మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు సర్వశక్తిమంతుడైన ఆ శ్రీరాముడు మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కోరుకుంటున్నాను మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడం అనేది కష్టం జీవితంలో సుఖదుఃఖాలు వరుసగా వస్తూనే ఉంటాయి ఎప్పటికీ నిరంతరాయంగా ఆనందాన్ని పొందడం అసాధ్యం శ్రీరామనవమి శుభాకాంక్షలు పిరికివారు, బలహీనులు మాత్రమే విషయాలను విధికి వదిలేస్తారు కానీ బలమైనవారు, ఆత్మవిశ్వాసం కల వ్యక్తులు విధి లేదా అదృష్టం పై ఆధారపడరు శ్రీ రామనవమి శుభాకాంక్షలు శ్రీరాముడు ఆశీస్సులతో మీ అందరి హృదయాలు ఆనందంతో నిండిపోవాలి రాముడి దర్శనంతో మీ జీవితం మారిపోవాలని కోరుకుంటూ శ్రీరామనవమి శుభాకాంక్షలు రాముడు ఆశీస్సులతో మీ పనులు విజయవంతం కావాలి మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు ధర్మం, సత్యం, ప్రేమ, మార్గాన్ని అనుసరించడానికి శ్రీరాముడు మీకు శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాము శ్రీరామనవమి శుభాకాంక్షలుల రాముని పై విశ్వాసం ఉంచండి మీరు కచ్చితంగా విజయం, ఆనందాన్ని పొందుతారు. జైశ్రీరామ్ శ్రీరాముడు మిమ్మల్ని అన్ని కష్టాల నుండి రక్షించే మీ జీవితాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం హ్యాపీ శ్రీ రామ నవమి ఈ శుభ రామనవమి నాడు మీ కుటుంబం పై శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను శ్రీరామనవమి శుభాకాంక్షలు శ్రీరాముని ఆదర్శాలను స్వీకరించి జీవితంలో ముందుకు సాగండి జై శ్రీరామ్ రాముడు మీ కోరికలు అన్నింటినీ నెరవేర్చుగాక శ్రీరామనవమి శుభాకాంక్షలు సత్యం, మతం, సామరస్యానికి ప్రతీకైన శ్రీరాముడు ఎల్లప్పుడూ మీతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జైశ్రీరామ్ ఆ శ్రీరామ భగవానుడు మీకు జీవితంలోని ప్రతి కష్టాన్ని ఎదుర్కోవడానికి శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాను రాజంపేట తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్

# అదనపు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

కంకిపాడు: పెంచిన కరంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ మహిళా సంఘం ఆధ్వర్యంలో కంకిపాడు రామాలయం సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు ఈ కనకదుర్గ మాట్లాడుతూ మేమంతా కూలీ పనులు చేసుకుంటూ అద్దె ఇండ్లల్లో జీవిస్తున్నాము. 2022, 2023, 2025సంవత్సరాల బిల్లులు ఇప్పుడు కట్టాలంటే కుటుంబం కూడా గడవని పరిస్థితి ఓ ప్రక్కన అధిక భారాలు, మరో ప్రక్కన అధిక ధరలు, ఇవి చాలనట్టు వీటికి తోడు ఈ అదనపు విద్యుత్ బారాలతో పేద కుటుంబలమైన మేము అప్పులపాలై పోతున్నాము. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయకపోగా పేద ప్రజలపై భారాలు వేయటాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పద్మ, పి.లక్ష్మి, పి.అనసూర్యావతి, వి ఆశా, బి మంజు, టి.దివ్య, స్రవంతి, సుజాత, లావణ్య, సంధ్య, స్వాతి, దుర్గావాణి పాల్గొన్నారు

# రైతులపై మోసానికి పాల్పడిన బహుళజాతీయ కంపెనీల దళారులకు పీడీ యాక్ట్..!

## న్యాయపోరాటానికి హోరాహోరీగా పిట్టా శ్రీనివాసరెడ్డి





ములుగు నూ గూ రు వెంకటాపురం నివాస్ న్యూస్ ఏప్రిల్ 5ములుగు జిల్లా వెంకటాపు రం తెలంగాణ రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బహుళ జాతీయ విత్తన కంపెనీలపై ఇప్పుడు ఆగ్రహ జ్వాలలు గర్జిస్తున్నాయి. సింజెంట, బేర్, సి.పి, హైటెక్ వంటి పెద్ద కంపెనీల నుంచి వచ్చిన నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల రైతులు పంట నష్టపోయారు. ఈ క్రమంలో గోద వర్తి నరసింహ మూర్తి, ముడుంబా శ్రీనివాస్ అనే దళారులు కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు వచ్చాయి. సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి ఈ మోసాన్ని బహిర్గతం చేస్తూ, నకిలీ విత్తనాల సరఫరా మాత్రమే కాకుండా, రైతులకు లభించాల్సిన బీమా డబ్బులను కూడా బెదిరింపులతో దోచుకున్నారని పేర్కొన్నారు. రైతుకు ఎకరాకు రూ.10 లక్షల బీమా రావలసిన చోట, వారిని మభ్యపెట్టి బ్యాంకుల్లోకి డబ్బులు చేరకుండా అడ్డుకున్నారని తెలిపారు. ఈ విషయమై నేషనల్ ఎస్.టి. కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ స్వయంగా బాధిత గ్రామమైన చిరుతపల్లి కి వెళ్లి, బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున నష్ట పరిహారం అందించేలా చూస్తామని, మోసానికి పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ క్రింద చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, ములుగుజిల్లా కలెక్టర్ దివాకర్, ఐటిడిఏ పీఓ, ఆర్డీవో, వ్యవసాయ శాఖ అధికారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

స్వరం పెడుతున్న ప్రశ్నలు:

మార్చి 18న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయంపై చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ఇప్పటిదాకా మౌనం ఎందుకు? ప్రజా ప్రతినిధుల నిశ్శబ్దం వల్లే బహుళజాతీయ కంపెనీలకు పావలా దారి బందితమైంది కాదా? జీవితాంతం అప్పుల్లో మునిగిపోయిన రైతులకు న్యాయం జరగాలంటే ఇంకా ఎంత వేచి చూడాలి రైతులను మోసం చేసిన నకిలీ విత్తన కంపెనీలు, వాటి దళారులపై పిడి యాక్ట్ సహా ఇతర శిక్షానుగుణమైన చర్యలు తీసుకోకపోతే, ఇది దేశవ్యాప్తంగా రైతులపై గండికొట్టే మార్గదర్శకంగా మారే ప్రమాదం ఉంది. ఈ ఘటన తెలంగాణ వ్యవసాయ రంగాన్ని కలచివేస్తోంది. రైతులకు న్యాయం జరిగే దాకా న్యాయ పోరాటం ఆగదని పిట్టా శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# గచ్చిబౌలి భూముల వివాదానికి చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు

## రంగంలోకి మంత్రుల బృందం?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 05

హెచ్ సీయూ భూముల వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వివాదంపై ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ శనివారం నుంచి హెచ్ సీయూ కార్యవర్గం, స్టూడెంట్స్ యూనియన్, మేధావులు, పర్యావరణ వేత్తలతో సంప్రదింపులు జరపనుంది. అటు.. సీఎస్, అటవీ, రెవెన్యూ అధి కారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం అయ్యారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత భట్టి, శ్రీధర్ బాబు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఆదేశా లను పాటిస్తామన్నారు. అలాగే విద్యార్థులపై దాష్టీ కంగా వ్యవహరించరాదని పోలీసులకు తెలిపినట్లు వివరించారు. ఇక ఈ ముగ్గురు మంత్రులే ఇటీవల హెచ్ సీయూ ప్రతినిధులతో చర్చించారు. ఆ తర్వాతే హెచ్ సీయూ భూములు ఇంచు కూడా తీసుకోలేదని ప్రకటించారు. ఇప్పుడు ఆ ముగ్గురు మంత్రులే మరోసారి చర్చల కమిటీగా ఎంపికయ్యారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం అప్పగించడంతో అక్కడ అభివృద్ధి పనులకు టీజీఐఐసీ శ్రీకారం చుట్టింది. చెట్లను కొట్టివేయడం ప్రారంభించింది. దీంతో విద్యార్థులు ఆందోళనలు చేశారు. ఆ భూములు వర్సిటీవని, చెట్లను నరకొద్దని, పర్యావరణాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే వివరణ ఇచ్చింది. 1975లో హెచ్ సీయూకి కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ భూమిని కేటాయించింది. కానీ, భూ యాజమాన్య హక్కులు వర్సిటీకి బదిలీ చేయలేదు. రెవెన్యూ, అటవీ రికార్డుల ప్రకారం సర్వే నెంబర్ 25లోని భూమిని ఏనాడూ అటవీ భూమిగా వర్గీకరించలేదు. ఈ భూమి ఎప్పుడూ హెచ్ సీయూలో అంతర్ భాగం కాదని, గతంలో ఉన్న వివాదంపై హైకోర్టు తీర్పు అనంతరం ప్రభుత్వం ఆ భూమిని టీజీఐఐసీ అభ్య ర్థన మేరకు ఆ సంస్థకు కేటాయించింది. ఈ భూమి లో భారీ పెట్టుబడులకు అవకాశం కల్పించడం వల్ల సుమారు 5లక్షల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది. చెట్ల నరికివేతపై బీఆర్ఎస్, బీజేపీ సహా పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు అభ్యం తరం వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాయి. దీంతో కేంద్ర అటవీశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. అటు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేత సహా అన్ని పనులను తక్షణం నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివాద పరిష్కార దిశగా దృష్టి సారించారు. దీనికోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమి టీ నుంచే వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చలు జరపనుంది.

# రేపు మద్యం దుకాణాలు బంద్!



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 05

హైదరాబాద్వ్యాప్తంగా రేపు వైన్ షాపులు బంద్ ఉండనున్నాయి,ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు బంద్ ఉంటాయని రాచకొండ పోలీస్ కమిషన రేట్ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరామనవమి సందర్భంగా హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. శోభాయాత్రల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక రేపు ఉ దయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు బంద్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. వైన్ షాపులతో పాటు కల్లు దుకాణాలు, రెస్టారెంట్లు, బార్లు కూడా బంద్ చేయాలని ఆదేశించారు. రెస్టారెంట్లలోని బార్లు, మిలిటరీ కాంటీన్లు, స్టార్ హెూటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని రాచకొండ పోలీసులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా వైన్ షాపులు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# త్వరలో కొత్త రూ.10, 500 నోట్లు వచ్చేస్తున్నాయి?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

ప్రస్తుతం అందుబాటులో ఉన్న నోట్ల మాదిరిగానే ఈ నోట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కీలక నిర్ణ యం తీసుకుంది. ఆర్‌బీఐ నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో కూడి న కొత్త రూ.10, రూ.500 నోట్లు త్వరలో జారీ చేయనున్నారు. మహాత్మ గాంధీ సిరీస్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నోట్ల మాదిరిగానే ఈ నోట్లూ ఉండబోతున్నా యని ఆర్‌బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. కొత్త నోట్లను జారీ చేసినప్పటికీ, రిజర్వ్ బ్యాంక్ గతంలో జారీ చేసిన రూ.10, రూ.500 డినామినేషన్ల లోని అన్ని (పాత) నోట్లు చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతాయి. గవర్నర్ మల్హోత్రా సంతకంతో కూడిన రూ.100, రూ.200 నోట్లను కూడా విడుదల చేస్తున్నట్లు ఆర్‌బీఐ గత నెలలో ప్రకటిం చింది. కొత్త గవర్నర్‌గా మల్హోత్రా 2024 డిసెం బర్‌లో సంజయ్ మల్హోత్రా ఆర్‌బీఐ కొత్త గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆరేళ్ల పాటు పదవిలో ఉన్న శక్తికాంత దాస్ స్థానంలో ఆయన నియమితులయ్యా రు. కొత్త గవర్నర్ చేరుకున్న వెంటనే కొత్త సంతకాలతో నోట్లు విడుదల చేస్తుంటా రు. కానీ దీని వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పాత నోట్ల విలువ మారదు. ఇప్పటివరకు ఉన్న రూ. 500 నోట్లు బూడిద స్టోన్ (గ్రే),రంగులో ఉన్నాయి. అయితే కొత్త నోట్లలో రంగు, పరిమాణం, డిజైన్‌లో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది. కొత్త రూ.500 నోట్ల పరిమాణం 66 ఎం ఎం 150 ఎం ఎంగా నిర్ణయించినట్లు సమాచారం.

# నేడు భద్రాచలం రానున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్!



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ రోజు భద్రాచలం వెళ్ళనున్నారు. రేపు భద్రాచలంలో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొనేం దుకు ఒక్క రోజు ముందు గానే ఖమ్మం జిల్లాకు రానున్నారు. ఇక, భద్రాద్రి రామయ్య కళ్యాణానికి ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను డిప్యూటీ సీఎం ఇవ్వనున్నారు. ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ లోని మాదాపూర్ లో ఉన్న నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి.. సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలం చేరుకోనున్నారు పవన్ కళ్యాణ్. ఇక, రేపు ఏప్రిల్ 6న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం లో పాల్గొని స్వామివారికి ముత్యాల తలంబ్రాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమర్పిస్తారు. అలాగే, రేపు సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి రాత్రి 10 గంటలకు తిరిగి హైదరాబాద్ లోని తన నివాసానికి ఆయన చేరుకోనున్నారు. దీంతో పాటు రేపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఇతర మంత్రులు భద్రాచలం వస్తుండటంతో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు..

# నేడు ఛత్తీస్ ఘడ్ లో కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 05

వరుస ఎన్ కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్, దద్దరిలుతున్న వేళ..ఇవ్వాళ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బస్తర్ పర్యటనకు సిద్ధమయ్యారు . ఛత్తీస్‌గఢ్ లో బస్తర్ రీజి యన్ లోని దంతె వాడలో అమిత్ షా పర్యటనకు సర్వం సిద్ధం అయింది. ఈరోజు దంతెవాడకు చేరుకొని, అక్కడ గల దంతేశ్వరి అమ్మవారిని అమిత్ దర్శించుకుంటారు. అనంతరం నక్సల్స్ నిరోధక ఆపరేషన్స్ లో పాల్గొంటున్న భద్రతా బలగాల కమాం డర్లతో ఆయన భేటీ కానున్నారు. ఆపరేషన్ కగర్ ను మరింత ఉధృతం చేసేందుకు వారికి దిశా నిర్దేశం చేయనున్నా రు. అదేవిధంగా ఆపరేషన్స్ లో పాల్గొంటున్న భద్రతా బలగాలను నేరుగా కలిసి వారిలో స్థైర్యాన్ని నింపనున్నారు. ఇటీవల కాలంలో ఛత్తీస్‌గఢ్ లో జరుగుతున్న ఎన్కౌంట ర్లలో పెద్ద సంఖ్యలో మావో యిస్టులు మరణిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమిత్ షా బస్తర్ పర్యటనప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఆపరేషన్ కగర్ పేరుతో వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను ఏరి పారేస్తామని అమిత్ షా ప్రకటించారు. గత ఏడాది మొదలైన ఆపరేషన్ కగర్ లో ఇప్పటి వరకు భారీ సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారు. అలాగే భారీ సంఖ్యలో మావోయి స్టులు లొంగిపోయారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి





మంగపేట మండలం నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు శనివారంరోజు మంగపేట మండల కత్తిగూడెం గ్రామం లో ఇటీవల రాష్ట్ర మంత్రి సీతక్క చొరవ తో మంగపేట మండలం కు 3.60 (మూడు కోట్ల అరవై లక్షల రూపాయలు ) మంజూరు అవ్వగా కత్తిగూడెం గ్రామానికి నాలుగు సీసీ రోడ్డు లు ఒక డ్రైనేజీ మొత్తం 22 లక్షల రూపాయల గ్రాంట్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ కార్యక్రమం లో. జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : కనకయ్య

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 05 :నివాస్ న్యూస్ ప్రతినిధి ఇటీవల కురిసిన అకాల వర్షానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొక్కజొన్న, వరి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులను సత్వరమే ఆదుకుని నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్పందిస్తూ.. వ్యవసాయ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల నష్టం అంచనా వేయాలన్నారు. పంట చేతికి వచ్చిందని సంతోషంగా ఉన్న సమయంలో ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులకు కంటనీరే మిగిలిందన్నారు. ఆదుకునే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అప్పుల బాధలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు అండగా ఉంటూ పంట నష్టపరిహారం చెల్లించే విధంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా పంట నష్టాన్ని అంచనా వేసేందుకు పార్టీ నాయకులు క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని రైతులతో మాట్లాడి పంట నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు.

# అఘోరీ చెర నుంచి బయటపడ్డ మంగళగిరి అమ్మాయి శ్రీవర్షిణి



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్

ఏప్రిల్ 5 వివాదాస్పద లేడీ అఘోరీ చెర నుంచి మంగళగిరి అమ్మాయి శ్రీ వర్షిణి ని గుజరాత్ పోలీసులు విడిపించారు. గత నెలలో మంగళగిరిలో శ్రీ వర్షిణీ తల్లిదండ్రుల ఇంట్లో బస చేసిన అఘోరీ మాయమాటలు చెప్పి శ్రీ వర్షిణిని లోబరుచు కుంది. గత నెల రోజులుగా శ్రీవర్షిణి అఘోరీతో కలిసి ఉంటుంది. తమ కూతురుకి మాయమాటలు చెప్పి ఎత్తుకెళ్లిందని శ్రీవర్షిణి తల్లిదండ్రులు మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. తొలుత శ్రీవర్షిణి మేజర్ అని బుకాయించిన అఘోరీ శుక్రవారం గుజరాత్ పోలీసులకు చుక్కలు చూపే ప్రయత్నం చేసింది. గుజరాత్ పోలీసులు తమ స్టైల్ లో మర్యాదలు చేయడంతో అఘోరీ లొంగిపోయింది. శ్రీవర్షిణి కుటుంబ సభ్యులు గుజరాత్ కు వెళ్లి ఆమెను విడిపించారు.

## భద్రాది కొత్తగూడెం జిల్లాలో 86 మంది మావోయిస్టు లొంగుబాటు



**భద్రాది జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఎదుట 86 మంది మావోయిస్టు దళ సభ్యులు ఈరోజు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టు లు బీజాపూర్ జిల్లా, సుఖ్మ జిల్లా సభ్యులుగా తెలిసింది, మావోయిస్టు పార్టీ పేరుతో బలవంతపు వసూళ్లు అపాలని పోలీసు లు నిర్ణయించారు.. ఆది వాసీ ప్రాంతాల అభివృద్ధికి అడ్డంకిగా మారారు. దీంతో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ తలపెట్టారు. ఈ నేపథ్యంలో గత నాలుగు నెలల్లో భారీ ఎత్తున మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో 20 మంది మహిళలు, 66 మం ది,పురుషులు ఉన్నారు. గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావో యిస్టులు అరెస్ట్ అయ్యారు. 203 మంది లొంగిపోయా రు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 25 వేల రూపాయల చెక్కును ఐజీ అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, పలు వురు పోలీస్ అధికారులు ఉన్నారు. అజ్ఞానాన్ని వీడం డి.. జనజీవన స్రవంతిలో కలవండి. ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయ సహకారాన్ని అందిస్తామన్నారు.

## మావోయిస్టులకు షా కీలక పిలుపు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

ఆయుధాలు వీడి జన జీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఆయుధాలు వీడిన మావోయిస్టులు అందరికీ పునరావాసం కల్పించే బాధ్యత తమదేనన్నారు. మరోవైపు ఆపరేషన్ కగార్ పేరిట ఛత్తీస్గఢ్ దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు వందలాది మంది మావోయిస్టులను రక్షణ దళాలు ఏరివేశాయి. ఆపరేషన్ కగార్ కంటిన్యూ అవుతూనే ఉంది.

## మాజీమంత్రి విడుదల రజనికి జైలు శిక్షా?

**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**



విజిలెన్స్ తనిఖీల పేరుతో స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి సొమ్ము వసూలు చేసిన కేసులో మాజీ మంత్రి విడదల రజిని, తదితరుల పై పదేళ్ల వరకు జైలుశిక్షకు వీలున్న ఐపీసీ సెక్షన్ 386ని చేర్చినట్లు ఏజీ దమ్మాల పాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి 2.20 కోట్లు వసూలు చేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం రజిని, ఆమె మరిది గోపి పిటిషన్లు వేశారు. కేసు నమోదు వెనుక రాజకీయ కారణాలున్నాయిని పిటిషనర్ల న్యాయవాదులు వాదించారు. విజిలెన్స్ విచారణకు పిటిషనర్లు సహకరించారని బెయిలు మంజూరు చేస్తే దర్యాప్తునకు అవరోధం కలగదని చెప్పారు. ఏజీ వాదనల కోసం విచారణ ఈనెల 8కి వాయిదా పడింది. 2020 సెప్టెంబర్? 4న పల్నాడు జిల్లా యడ్ల పాడు మండలం విశ్వనా థుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌ను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, మూయించ కుండా ఉండాలంటే ఎమ్మెల్యేని కలవాలని హుకుం జారీ చేశారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని కార్యాలయానికి వెళ్లి కలిశారు. తన నియోజకవర్గ పరిధిలో వ్యాపారం నడవాలంటే అడిగినంత డబ్బులి వ్వాల్సిందేనని, మిగతా విషయాలు తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారితో చెప్పారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5 కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఆరు రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజి లెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి - ఆర్‌వీ ఈవోగా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా భారీ బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లి హడావుడి చేశారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే జాషువా విచారణకు వెళ్లారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి ఈ దాడుల సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక సిద్ధం చేశారు. ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం వాటిల్లిందనేది అందులో లేదు. ఈ నివేదిక డీజీకీ సమర్పించలేదు. అప్పట్లో ఈ సోదాల్లో పాల్గొన్న మిగతా అధికా రులను ఏసీబీ విచారించగా జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని ఆ తర్వాత విచారణ ఏమైందో కూడా తెలియదని వాంగ్మూలాలి చ్చారు.

## వైసిపి ఎంపీ మిథున్ రెడ్డి, అరెస్టుకు రంగం సిద్ధం?



**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, అరెస్టుకు రంగం సిద్ధమై నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో ఉన్న ఆయనను అరెస్టు చేసేందుకు ఏపీ సీఐడీ పోలీసులు ఢిల్లీ వెళ్లారు. ఏపీ మద్యం కేసుకు సంబంధించి ఏక్షణమైనా ఆయన్ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ హయాంలో మద్యం వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉ న్నాయి. దీనిపై గతేడాది సెప్టెంబర్ లో సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఇటీవల మిథున్ రెడ్డి, ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే, మిథున్ రెడ్డి పిటిషన్ ను కొట్టివేస్తూ కోర్టు తీర్పునిచ్చింది. విచారణ సమయంలో మద్యం విదానంపై దర్యాప్తు తొలి దశలోనే ఉందని ఏపీ సీఐడీ హైకోర్టుకు తెలిపింది. మిథున్ రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని తెలిపింది. దీంతో ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. అయితే, తాజాగా.. ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీ వెళ్లాయి. ఎంపీ మిథున్ రెడ్డి,అరెస్టుకు ఢిల్లీలో రంగంలో చేసినట్లు తెలు స్తోంది. ఆయన్ను అరెస్టు చేసి ఏపీకి తీసుకొచ్చే పనిలో సీఐడీ బృందం నిమగ్నమైనట్లు సమాచారం.

## రేపు మధ్యాహ్నం 12 గంటలకు అయోధ్యలో అద్భుత ఆవిష్కృతం.



**అయోధ్య/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

రేపు మధ్యాహ్నం 12 గంటలకు అయోధ్యలోని బాలరాముడి ఆలయంలో అద్భుతం ఆవిష్కృతం కానుంది. చైత్రశుద్ధ నవమి రోజున శ్రీరాముడు జన్మించాడు. అందుకే శ్రీరామనవమిని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు పెద్ద పండుగలా జరుపుకుంటారు. అదే రోజున సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తారు. ఇప్పటికే శ్రీరామనవమి ముందస్తు వేడుకలు దేశవ్యాప్తంగా ప్రారంభం అయినట్లు తెలుస్తోంది. రేపు బాలరాముడికి సూర్యభగవానుడు సూర్య తిలకం దిద్దే దృశ్యాలు భక్తులు వీక్షించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రేపు మధ్యాహ్నం 12 గంటలకు ఈ అద్భుత దృశ్యం కనువిందు చేయనుంది. గతేడాది శ్రీరామనవమికి తొలిసారి ఆదిత్య భగవానుడు బాలరాముడిని తాకిన విషయం తెలిసిందే. ప్రతి ఏడాది శ్రీరామనవమికి బాలరాముడి నుదిటి పైకి భానుడి కిరణాలు ప్రసరించేలా ఆలయాన్ని నిర్మించారు. కాంతి గుడి శిఖరాన్ని తాకే మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని విగ్రహాన్ని చేరేలా కుంభాకార, పుటాకార కటకాలను నిర్మాణ సమయంలో అమర్చిన విషయం తెలిసిందే.

## దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం పోరాడిన నేత బాబూ జగ్జీవన్ రావ్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**



బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజ మైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసా ధారణ ప్రతిభావంతుడైన వక్త. బాబూ జగ్జీవన్ రావ్ జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. ఏప్రిల్ 5వ తేదీ ఆయన జయంతి. ఒక సామాన్య రైతు కుటుంబం లో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతి దేవి. బీహార్‌లోని షాహ్ బాద్ ఇప్పుడు భోజ్‌పూర్, జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించారు. ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జగ్జీవన్ రామ్ అర్రా టౌన్ స్కూల్ నుండి మెట్రిక్యు లేషన్ మొదటి విభాగంలో ఉత్తీర్ణుడయ్యాడు. కుల ఆధారిత వివక్షను ఎదుర్కొంటున్నప్పటికీ, జగ్జీవన్ రామ్ బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్ సైన్స్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి, తరువాత కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు. 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంత రాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు. అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన జగ్జీవన్ రామ్ 1971 భార త-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతి రేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనే వారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు. అలాగే.. 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు. బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్టయ్యారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినె ట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కర ణలు తీసుకొచ్చారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ,అనుబంధ సభ్యునిగా.. 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సీడబ్ల్యూ సీ,ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూని కేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు.

## పదవీ బాధ్యతల నుంచి తప్పుకోనున్న సీఎస్ శాంతకుమారి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

తెలంగాణకు కొత్త ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ వస్తున్నారు. ప్రస్తుతం ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న సీఎస్ శాంతకుమారి రిటైర్మెంట్ కాబోతున్నారు. దీంతో శాంత కుమారి స్థానంలో కొత్త సీఎస్‌గా రామకృష్ణారావును నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక, కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించబోతున్న కే.రామకృష్ణారావు 1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన వారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారావు కూడా వచ్చే ఆగస్టులో రిటైర్ అవనున్నారు. ఇక, 1989 ఐఏఎస్ బ్యాచ్?కు చెందిన శాంతి కుమారి 2023 జనవరి 11వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అప్పటి వరకు సీఎస్‌గా ఉన్న సోమేశ్? కుమార్ ఏపీకి అలాట్ కావడంతో ఆమె సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు వేగవంతం
### ఇందుకోసం అవుట్ సోర్సింగ్ పద్ధతిన ఇంజనీర్ల నియామకం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**



రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఈ క్రమంలో తొలి విడతలో ప్రభుత్వం 72వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. వారి లో 12వేల మంది లబ్ధిదా రులు ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. అందులో 500 మంది బేస్మెంట్ స్థాయి వరకు పనులు పూర్తి చేశారు. అయితే, బేస్మెంట్ స్థాయి ముగిసిన వెంటనే తొలి విడతలో రూ.లక్ష నగదును లబ్ధిదారుల అకౌంట్లలో వేస్తామని ప్రభుత్వం చెప్పింది. తొలి దశలో నగదు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావాలంటే అసిస్టెంట్ ఇంజనీర్లు తనిఖీ చేసి బేస్మెంట్ పూర్తయిందని సర్టిఫై చేయాల్సి ఉంటుంది. దీంతో తాజాగా తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల తనిఖీ బాధ్యతను ప్రభు త్వం ప్రైవేట్ ఇంజనీర్లకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం 125 మంది ఇంజనీర్లు సహా కొత్తగా ఔట్ సోర్సింగ్ పద్ధతి లో ఇంజనీర్లును తీసుకొని ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలుత 390 మందిని ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియ మించుకునేందుకు మేన్ పవర్ సప్లయర్స్ కు ప్రభు త్వం బాధ్యత అప్పగించిం ది. అందుకు నోటిఫికేషన్ సైతం జారీ అయింది. ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఎంపికైన వారు గృహ నిర్మాణ శాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచే యాల్సి ఉంటుంది. తొలుత వీరితో ఒక సంవత్సరం ఒప్పందం చేసుకుంటారు. వీరికి నెలకు రూ.33,800 చొప్పున చెల్లించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్నవారితోపాటు కొత్తగా విధుల్లో చేరేవారితో తనిఖీల ప్రక్రియను వేగంగా పూర్తి చేయించి లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం దశల వారీగా డబ్బులు జమ చేయనుంది.

## నేపాల్ లో భూకంపం?
### ఉత్తర్ ఖండ్,ఉత్తర్ ప్రదేశ్ లో భూకంపం తీవ్రత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5**

నేపాల్‌లో రెండు స్వల్ప భూకంపాలు సంభవించిం ది. రిక్టర్ స్కేల్‌పై 5.5, 5.2 తీవ్రతగా నమోదయ్యాయి. జాజర్‌కోట్ జిల్లాలో భారత కాలమానం ప్రకారం శుక్ర వారం రాత్రి 8:07 గంటలకు 5.2 తీవ్రతతో మొదటి భూకంపం నమోదైంది. ఓ ఆ తర్వాత రాత్రి 8:10 గంటలకు 5.5 తీవ్రతతో బలమైన భూకంపం సంభవించిందని జాతీయ భూకంప పర్యవేక్షణ కేంద్రం తెలిపింది. ఖాట్మండుకు పశ్చిమాన దాదాపు 525 కి.మీ దూరంలో ఉన్న జాజర్‌కోట్ జిల్లాలోని పానిక్ ప్రాంతంలో రెండు భూకంపాల కేంద్రం ఉంది. పశ్చిమ నేపాల్‌లోని సురే?ట్, దైలేఖ్, కాలికోట్‌తో సహా పొరుగు జిల్లాల్లో ఈ ప్రకంపనలు సంభవించా యి. భూకంపాల తీవ్రత ఉన్నప్పటికీ, ప్రాణనష్టం లేదా గణనీయమైన నష్టం జరిగినట్లు తక్షణ ఇప్పటివరకు సమాచారం లేదు. ఈ భూకంపాల ప్రభావం ఉత్తర భారత్‌నూ ఇవి తాకినట్లు తెలిసింది. ఉత్తరాఖండ్,ఉత్తర్‌ప్రదేశ్ లలో పలు చోట్ల భూప్రకంప నలు వచ్చినట్లు తెలిసింది.

## పోలేపల్లిని మరో లగచర్లగా మార్చొద్దు : రైతు సంఘం నాయకులు

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 05 :**నివాస్ న్యూస్ ప్రతినిధి** పచ్చటి పొలాలు, ప్రశాంతమైన పోలేపల్లి గ్రామాన్ని మరో లగచర్లగా తయారు చేయద్దని అధికారులను రైతు సంఘం నేతలు మాదినేని రమేశ్, బొంతు రాంబాబు తీవ్రంగా హెచ్చరించారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని పోలేపల్లి, గొల్లపాడు పంట పొలాలను సందర్శించి బాధిత రైతులతో మాట్లాడారు. గత కొద్ది రోజులుగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూముల సర్వే ప్రక్రియను రెవిన్యూ అధికారులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాలకు సంబంధించిన భూములను గుర్తించి ఫెన్సింగ్ వేసే ప్రక్రియ చేపట్టారు. ఈ క్రమంలో రైతు సంఘం నాయకులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసిన ప్రాంతంలో పంట పొలాలను పరిశీలించి, బాధిత రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ఎన్ఎస్‌పీ కాల్వ కోసం 50 ఏళ్ల క్రితం మట్టిని తీసేందుకు గతంలో ఎన్ఎస్‌పీ అధికారులు భూమి కొనుగోలు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయితే అనంతరం అట్టి భూమిని యజమానులు పోలేపల్లి గొల్లపాడుకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీకి చెందిన సన్న, చిన్నకారు రైతులకు అమ్మడం జరిగిందని తెలిపారు. మొత్తం 275 ఎకరాల్లో 150 మంది రైతులు కొనుగోలు చేసి సాగు చేస్తున్నట్లు చెప్పారు. 50 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూమిపై ఇప్పుడు సర్వే చేసి ప్రభుత్వం తిరిగి లాక్కోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ సమీపంలోని లగచర్ల తరహాలోనే ఈ ఘటనకు అధికారులు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇక్కడ రైతుల నుంచి భూమిని లాక్కొని మున్నేరు రిటర్నింగ్ వాల్ బాధితులకు అప్పగించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికైనా గుర్తించిన భూమిని తిరిగి పేద దళిత రైతులకు అప్పగించి వారికి న్యాయం చేయాలని, లేనియెడల రైతుల పక్షాన నిలబడి రైతులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు, రైతు సంఘాలకు చెందిన నాయకులు పెరుమల్లపల్లి మోహన్ రావు, దండగల రాంబాబు, వెంకట్‌రెడ్డి, కొండం కరుణాకర్, రాంబ్రహ్మం, అక్కినపల్లి వెంకన్న, నాగేశ్వరరావు, రాములు, కనకయ్య, లక్ష్మణ్, కోటయ్య, సైదిరెడ్డి, రత్నం పాల్గొన్నారు.

# ముప్పాళ్ళ లోని బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఏపీ సీఎం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను, సరుకులను పరిశీలించారు.

# కంచ గచ్చిబౌలి భూవివాదం పై సీఎం రేవంత్ సమీక్ష

**అసత్య ప్రచారాలపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్**
**ఏఐ ఆధారంగా తప్పుడు వీడియోలు వైరల్ చేశారు-సీఎం**



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

నిజాలను మార్చే ఫేక్ వీడియోలు ప్రమాదకరం-సీఎం ఏఐ ఫేక్ వీడియోలు కరోనా కంటే ప్రమాదకరం-రేవంత్ వాస్తవాలు బయటికి రాకముందే అబద్ధాలు వైరల్ చేశారు ఫేక్ కంటెంట్‌పై విచారణ జరపాలని కోర్టును కోరుతాం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం-సీఎం రేవంత్ ఫేక్ వీడియోలను అరికట్టేందుకు.. ఫోరెన్సిక్ టూల్స్‌ను సిద్ధం చేశాం-సీఎం రేవంత్ ఫేక్ కంటెంట్ భవిష్యత్‌లో యుద్ధాలకు బీజంవేస్తుంది సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలి-రేవంత్ జింకలు, నెమళ్లతో విడుదలైన వీడియోలు ఫేక్-పోలీసులు

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం టీడీపీ నాయకులు




అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు ఆయన కార్యాలయం ప్రజావేదిక నందు స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని, సంఘ సంస్కర్తగా భారతావనికి విశేష సేవలు అందించిన శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు.. ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.. నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగానే కాకా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చి అందరూ సమానులే అని బావించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ గారని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని పేర్కొన్నారు.. కార్యక్రమంలో కంబదూరు మండల పార్టీ అధ్యక్షులు శివన్న, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు అబ్దుల్ రహిమాన్, గౌని శ్రీనివాసులు రెడ్డి, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజినేయులు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మైనార్టీ నాయకుడు షామీర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ కుబేర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కొల్లాపూరి, మల్లిపల్లి నారాయణ, కునే సాయినాథ్, ఇటుకల రామాంజినేయులు, సునీల్, లాయర్ ఆంజనేయులు, గోవిందప్ప, పెద్దన్న, శ్రీనివాసులు, హనుమంతరాయుడు, నాగరాజు, ప్రసాద్, తిమ్మరాజు, మారెన్న, రమేష్, శ్రీనివాసులు, మారుతి తదితరులు పాల్గొన్నారు

# నేడు ఐపీఎల్ లో డబుల్ ధమాకా!




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

ఐపీఎల్ 2025లో భాగంగా ఇవాళ రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలి మ్యాచ్ చెన్నై వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపి టల్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3.30 నిమిషాలకు ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్‌కు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరం కావడంతో చెన్నై కెప్టెన్‌గా ఎంఎస్ ధోనీ వ్యహరించే అవకాశం ఉంది. ఇక, రెండో మ్యాచ్ రాత్రి 7.30 నిమిషాలకు పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరగనుంది. ఇదిలా ఉండగా, వరుస విజయా లతో పంజాబ్ జోరు మీద ఉండగా.. వరుస ఓటముల తో రాజస్థాన్ డీలా పడింది. ఇప్పటికే పంజాబ్ పాయింట్ల పట్టికలో టాప్‌లో కొనసాగుతుండగా.. రాజస్థాన్ 9వ స్థానంలో కొనసాగుతోంది. అయితే, ఒకప్పుడు ఛాంపియన్స్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ఈ సీజన్‌లో వెనుకబడ్డా యి. పాయింట్ల పట్టికలో చెన్నై 8వ స్థానంలో ఉండగా.. రాజస్థాన్ 9వ స్థానానికి పరిమితమైంది. అదే విధంగా గతంలో ఐపీఎల్ రేసులో తలబడిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఈ సీజన్‌లో టాప్ 2లో కొనసాగుతున్నాయి. దీంతో ఇవాళ రెండు మ్యాచ్‌లు కీలకం కానున్నాయి.

# గుడ్ న్యూస్.. త్వరలో ఏపీకి 750 విద్యుత్ బస్సులు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

గుడ్ న్యూస్.. త్వరలో ఏపీకి 750 విద్యుత్ బస్సులు ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. పీఎం ఈ-బస్సు సేవా పథకంలో భాగంగా తొలి దశలో 750 బస్సులను రాష్ట్రానికి పంపేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసింది. బస్సుల టెండర్లు ఇప్పటికే పూర్తవ్వగా.. రాష్ట్రానికి బస్సులు పంపే ఏర్పాట్లు చేస్తోంది. ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశాక ఏపీలో విద్యుత్ బస్సులు పరుగులు పెట్టనున్నాయని సమాచారం. ఈ బస్సులు వచ్చాకే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు తెలుస్తోంది.

# మాజీ సీఎం జగన్ రాప్తాడు పర్యటన ఖరారు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

ఈ నెల 8న పాపిరెడ్డిపల్లిలో ప్రత్యర్థుల చేతిలో మరణించిన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న మాజీ సీఎం వైఎస్ జగన్. ఇప్పటికే జగన్ పర్యటనను అడ్డుకుంటామని చెప్పిన పరిటాల వర్గం..

# లోన్ యాప్స్ వేధింపులు తాళలేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య



కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 5

కామారెడ్డిలో సందీప్ అనే యువకుడు లోన్ యాప్‌లో అప్పులు తీసుకొని.. తిరిగి చెల్లించకపోవడంతో ఇంటికి వచ్చి అసభ్య పదజాలంతో హంగామా చేసి వేధించిన లోన్ యాప్స్ ఏజెంట్స్..! మనస్తాపంతో ఆత్మహత్య..!

# బాబా జగజీవన్ రావ్ జయంతి వేడుకలు..







అచ్చంపేట నివాస్ న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 5 పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామం నందు స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి ఇదే మా నమస్సుమాంజలి ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రేపూడి పెద్ద నల్లయ్య జూనియర్ లైన్మెన్( కోనూరు గ్రామం ) మన్నేపల్లి నాగరాజు షిఫ్ట్ ఆపరేటర్ తాళ్లచెరువుఆర్ఎంపీ డాక్టర్ సాగర్ బాబు చింతపల్లి మురళి మనోహర్ జోషి ( అసిస్టెంట్ ఇంజనీర్ ) రాజుపాలెం మండలంరేపూడి రాజు గ్రామ పెద్దలు యువకులు, తాళ్ళచెరువు గ్రామం 'మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ యూత్ ఈ కార్యక్రమంలో పాల్గొని వారిని స్మరించుకోవడం జరిగింది

# రజక కులానికి చెందిన మహిళపై దాడి చేసిన, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...,



గుంటూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 5 గుంటూరు జెకేసి కాలేజీ రోడ్డు విజయపురి కాలనీ 6వ లైన్లో సాయి కృష్ణ అపార్ట్మెంట్లో. అంజియ్య అతని భార్య సీతమ్మ. గత కొంత కాలంగా వాచ్మెన్ గా పని చేస్తూ ఉన్నారు, అపార్ట్మెంట్ ఎదురుగా వాసు అనే వ్యక్తిపిండి మర నిర్వహిస్తున్నారు అతను చిన్న పాటి విషయం మీద సీతమ్మతో గొడవపడి వాసు మరియు అతని కుమారుడు కలసిరజక మహిళా సీతమ్మను కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసి కాళ్లతో తన్ని జుట్టు పట్టుకుని రోడ్డుమీదకి ఈడ్చి దుర్భాషలాడారు ఈ సంఘటనలో మహిళ సీతమ్మకు కాళ్లకు తీవ్రమైన గాయాలు అయ్యాయి ఈ సంఘటన తెలుసుకున్న టువంటి. రజక చైతన్య వేదిక సంఘం రాష్ట్ర నాయకులు మానేపల్లి దుర్గారావు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రజకజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు రజక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వూరే శ్రీనివాసరావుఅపార్ట్మెంట్ వాచ్మెన్ యూనియన్ నాయకులు ఓగిరాల భాస్కర్ రావు రజక సంఘం నాయకులు జమ్మల సురేష్ మరియు ఇతర నాయకులు సంఘటన స్థలానికి వెళ్లి రజక మహిళను పరామర్శించారు రజక సంఘం నాయకులు దుర్గారావుఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక దశాబ్దాలుగా రజకుల పైన సామూహిక దాడులు గ్రామ బహిష్కరణలు జరుగుతున్నాయని అనేక సందర్భాల్లో రజక మహిళలపై అత్యాచారాలు హత్యలు కూడా జరిగిన సందర్భాలు ఉన్నాయని ఇటువంటి దాడులను దౌర్జన్యాలను అరికట్టడానికిదీనికి సంబంధించి అనేక సంవత్సరాలుగా రజకులకు రక్షణ చట్టం కావాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం కూడా ఇంతవరకు పట్టించుకోలేదు ఇదే విధంగా కొనసాగితే రజకుల మానప్రాణాలకు రక్షణ లేదని కాబట్టి రజకులకు వెంటనే రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రజక మహిళ సీతమ్మ పై దాడి చేసిన్నటువంటి వాసు మరియు అతని కుమారులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రజక మహిళలపైన అగైత్యాలు అత్యాచార్యులు జరుగుతున్నాయని గతంలో కూడా గ్రామీణ ప్రాంతాల్లో రజక బాలిక పైన అత్యాచారం హత్య జరిగిందని ఇటువంటి సంఘటనలు అరికట్టడం కోసం మేము అనేక ఉద్యమాలు చేశామని అయినప్పటికీ ఎ ప్రభుత్వం కూడా రజకుల రక్షణ రక్షణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదని రజకుల రక్షణకు సంబంధించి త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీసుకొస్తామని రజకులపై దాడులు దౌర్జన్యాలు చేసేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రజక మహిళలు బాలికలపై ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు రజక చైతన్య వేదిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వూరే శ్రీనివాసరావు మాట్లాడుతూ రజకులపై గ్రామాలలోనే కాకుండా పట్టణాల్లో కూడా వివక్షత చూపుతున్నారని ఇది చాలా దుర్మార్గం అయినటువంటి చర్యని దీనిని రెండు తెలుగు రాష్ట్రాలలోని రజకులు అందరూ కూడా ఖండించాలని తెలియజేశారు ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాచ్మెన్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఒగిరాల భాస్కరరావు మాట్లాడుతూ అపార్ట్మెంట్లో పనిచేసేటువంటి వాచ్మెన్ కుటుంబాన్ని చాలా చులకనగా చూస్తున్నారని వాచ్మెన్స్ కుటుంబం పై దాడులు చేయడం దుర్భాషలాడటం అవమానాలు చితకని పిల్లలతో ఇబ్బందులు గురి చేస్తున్నారని ఇటువంటి జరగకుండా వాచ్మెన్ కుటుంబాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాదేనిని అన్నారు రజక మహిళకు చట్టపరంగా న్యాయం జరగకపోతే దీనిపై ఉద్యమాన్ని తీసుకొచ్చి బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు కూడా ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు

# నేడు శ్రీరామనవమి మాచవరం .పిడుగురాళ్ల లో జరిగే కళ్యాణవేడుకల్లో పాల్గొననున్న.ఎమ్మెల్యే యరపతినేని



మాచవరంనివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 5. శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణం సమీపంలోని కొండ 3 శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో నిర్వహించే సీతారాముల కళ్యాణ వేడుకలకు హాజరవుతారని పట్టణ టిడిపి అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు తెలిపారు ఉదయం 11 గంటలకు పిడుగురాళ్ల పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో డాడీ కాటన్ అండ్ ఆయిల్ బ్రోకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి శ్రీరామనవ వేడుకల్లో పాల్గొంటారు అలాగే మధ్యాహ్నం 12 గంటలకు జానపాట రోడ్ లోని వాసవి కళ్యాణ మండపం వద్ద కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొంటారు మాచవరం మండలం కొత్త గణేష్ ని పాడు గ్రామంలో కనిగిరి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీతారాముల కల్యాణ వేడుకల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొంటారు

# మాచవరం తహసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి . దేశ స్వాతంత్ర ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని మండల డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సుధా స్రవంతి అన్నారు. శనివారం తా హ సిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ 171 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు భారత ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని దళితులఆశాజ్యోతి వారి కోసం అహర్నిషలకు కృషి చేసిన వ్యక్తి జగజీవన్ రావ్ అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ కోటేశ్వరరావు నరేష్ వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు

# నరసరావుపేటలో బాబు జగజ్జీవన్ రాయ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అరుణబాబు ఎమ్మెల్యే డా"చదలవాడ.







నరసరావుపేట నివాస్ న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 5 భారతదేశ మాజీ ఉప ప్రధాని డా"బాబు జగజ్జీవన్ రాయ్ 117 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణబాబు నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని బాబు జగజ్జీవన్ రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పల్నాడు రోడ్ లోని ప్రభుత్వ వైద్యశాల వద్ద గాల బాబు జగజ్జీవన్ రాయ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అక్కడినుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగజ్జీవన్ రాయ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు చైతన్య మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు నరసరావుపేట ఆర్డిఓ మరియు ప్రభుత్వ అధికారులు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొని డా"బాబు జగజ్జీవన్ రాయ్ కి నివాళులర్పించారు

# గజ్జల నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలోఉచిత మెడికల్ క్యాంప్...





నకిరేకల్ నివాస్ న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 5 జిబిఆర్ హాస్పిటల్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వైద్య బృందం పాల్గొని ఈ కార్యక్రమంలో వైద్య సేవలు అందించారు. గుండ్లపల్లి గ్రామానికి చెందిన 700 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం మందులు పంపిణీ చేశారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందించినందుకు గ్రామస్తులు జిబిఆర్ హాస్పిటల్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ భాష, ఎంపీటీసీ కాసిం, ఎంపీటీసీ అబ్దుల్, సర్పంచ్ కొత్తపల్లి ప్రసాద్, పాశం పాపిరెడ్డి, నగరగంటి కరిముల్లా, గుత్తికొండ నన్నేసా, తమ్మి రామకృష్ణారెడ్డి, పాశం ముత్యాల రెడ్డి, పమ్మి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఆత్మగౌరవ పోరాట దినాలుగా పాటించాలి....



పొన్నూరు నివాస్ న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 5 మహాత్మ జ్యోతిబాపూలే జయంతి (ఏప్రిల్ 11) నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) వరకు దళిత పీడిత కులాల ఆత్మగౌరవ పోరాట దినాలుగా పాటించాలని,ఆ మహనీయుల జయంతోత్సవాలను వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని పిలుపు నిస్తూ కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పొన్నూరు పట్టణంలోని మానవ హక్కుల వేదిక ఆఫీసు లో కరపత్రాలను కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ లను కులచట్రంలో బిగించి ఉంచిన అగ్రకుల పాలకులు బిసి, దళిత నాయకులతో జయంతి కమిటీలు వేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుతూ ఆయా కులాల ప్రజలను మురిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేసమయంలో తమ జీవిత కాలమంతా అగ్రకుల మనువాదానికి, వారి దోపిడీ పీడనలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవ కారులైన పూలే, అంబేద్కర్ త్యాగాలను, సమసమాజం కోసం వారు చేసిన కృషిని కనుమరుగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పూలే, అంబేద్కర్ జయంతోత్సవాలను జరిపే హక్కు అగ్రకుల పాలకులకు లేదన్నారు. ఇంటికొక్క రూపాయి వేసుకొని మన ప్రియతమ నాయకుల జయంతోత్సవాలను వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కె ఎన్ పి ఎస్ సభ్యులు తోడేటి శ్రీనివాస్,మన్నెం కిషోర్, కళాకారులు గంటా రాజేంద్ర, కొప్పుల విజయ్ కుమార్, న్యాయవాది బేతాళ ప్రకాష్,అజయ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ విద్యా మిషన్ ట్రస్ట్ ఉప్పల రఘుబాబు జన్మదిన వేడుకలు.







గుంటూరు నివాస్ న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 5 శివ సాయి వెడ్డింగ్ కలెక్షన్స్ డెకరేషన్ శివా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విద్యా మిషన్ ట్రస్ట్ ఉప్పల రఘు బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారునాయక్ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకులు 28 డివిజన్ యూనిట్ ఇన్చార్జి మాధవరావు జనసేన 28వ డివిజన్ అధ్యక్షులు మామిడి రామారావు చిట్టి బాబు పుట్ట వెంకటేశ్వర్లు 28 డివిజన్ కమిటీ సభ్యులు శివాజీ శివ చంద్రగిరి ఏడుకొండలు రవి మేరుగా రాజారావు పల్లపు వెంకటరావుసాయి తేజ దుర్గారావు హౌసింగ్ బోర్డ్ కాలనీ పెద్దలు మరియు 28వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రఘు మాస్టర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్

శ్రీకాకుళం.నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 5విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్ సాధ్యమవుతుందని, అందువల్ల తల్లిదండ్రులు పిల్లలను తప్పక చదివించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సూచించారు. జిల్లా కేంద్రంలో భారత్, స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనం ప్రాంగణంలోశనివారం పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష అభియాన్ సంయుక్తంగా వికలాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడితో కలిసి శనివారం పంపిణీ చేశారు.

# అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?



ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు %ఖీ%2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

# అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి


విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహా



రాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2-3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

# శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!

కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా



చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.

## నివాస్ న్యూస్ సినిమా

# ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.